




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శనివారం 21 జూన్ 2025 6 పేజీలు






# నేషనల్ హైవే రోడ్డు పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

- గాల్లో కలుస్తున్న ప్రాణాలు
- రహదారి పనుల వద్ద రోడ్డు డైవర్షన్ సూచిక బోర్డులు ఏర్పాటు చెయ్యని కాంట్రాక్టర్
- తనిఖీలు చేయని నేషనల్ హైవే అధికారులు
- బ్రిడ్జి గుంతలో పడి ఇద్దరు మృతి చెందగా ప్రాణాపాయ స్థితిలో మరో ముగ్గురు

**సూర్య ఎల్లారెడ్డి**

జాతీయ రహదారి విస్తరణలో భాగంగా నిర్మాణం చేపడుతున్న హెచ్ఎంబి( హైదరాబాద్ -మెదక్-బోధన్ ) పనులు ప్రజల ప్రాణాల మీదకు వస్తు న్నాయి. ఒక ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోనే జరిగిన మూడు ప్రమాదాల్లో ఇప్పటివరకు నలుగురు మృత్యువాత పడగా, పలువురు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు. జాతీయ రహదారుల అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే నిత్యం ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయని స్థానికులు వాపోతున్నారు. ఈ రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. 2లో

## నిజాంసాగర్ ప్రాజెక్టుపై ట్రాన్స్ఫార్మర్ బాగు చేయించారు

- లైట్లు పెట్టడం మరిచారు - సూర్య కథనానికి స్పందన






**సూర్య నిజాంసాగర్**

ఈనెల 16న సూర్య దినపత్రికలో ప్రచురితమైన అందాకారంలో నిజాంసాగర్ ప్రాజెక్టు పట్టించుకోని అధికారులు అనే వార్తా కథనానికి స్పందించిన అధికారులు నిజాంసాగర్ ప్రాజెక్టుపై (మిగతా 2లో)


సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ.. తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొంది ప్రజాదరణ పొందుతున్న నేటి దినపత్రిక సూర్యకు
19వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
సూర్య





గాదె విజయ లక్ష్మి తిరుపతి
ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 9వ వార్డు
మాజీ మహిళా కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ



సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ..
తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొంది ప్రజాదరణ
పొందుతున్న నేటి దినపత్రిక సూర్యకు
19వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
సూర్య





పి.సాయి కృష్ణ
పంచాయతీ కార్యదర్శి ,
చిట్టాపూర్ గ్రామపంచాయతీ
మండలం బాల్కొండ





డి. రమణ
సూపరింటెండెంట్
స్పెషల్ ఆఫీసర్, చిట్టాపూర్
గ్రామపంచాయతీ
మండలం బాల్కొండ



సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ..
తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొంది ప్రజాదరణ
పొందుతున్న నేటి దినపత్రిక సూర్యకు
19వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
సూర్య





పి.రాజశేఖర్
పంచాయతీ కార్యదర్శి ,
వన్నెల్ బి గ్రామపంచాయతీ
మండలం బాల్కొండ





ఆర్.రంగ మోహన్
ఎం. పి. ఓ., స్పెషల్ ఆఫీసర్,
వన్నెల్ బి గ్రామపంచాయతీ
మండలం బాల్కొండ

# నేషనల్ హైవే రోడ్డు పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

**సూర్య ఎల్లారెడ్డి**

**- ఇష్టారీతిన జాతీయ రహదారి నిర్మాణపు పనులు గాల్లో కలుస్తున్న ప్రాణాలు**

హెచ్‌ఎంబి జాతీయ రహదారి నిర్మాణ పనులలో భాగంగా రహదారి వెంబట బ్రిడ్జిల నిర్మాణ పనులు, రహదారి విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ పనులు జరుగుతున్న క్రమంలో సదరు కాంట్రాక్టర్ రహదారి విస్తరణ పనులకు సంబంధించిన నిబంధనలకు లోబడి కాకుండా తమకు ఇష్టం వచ్చినట్టుగా జాతీయ రహదారి పనులు నిర్వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మెదక్ నుంచి ఎల్లారెడ్డి వరకు జరుగుతున్న రహదారి విస్తరణ నిర్మాణ పనులలో భాగంగా పదుల సంఖ్యలో బ్రిడ్జిలు నిర్మాణం చేపడుతున్నారు. ఈ బ్రిడ్జ్ ల నిర్మాణం, రహదారి విస్తరణ పనుల వద్ద సూచిక బోర్డు లు కానీ (వర్క్ ఇన్ ప్రోగ్రెస్ అనే బోర్డులు ), డైవర్షన్ సూచిక బోర్డులు కానీ ఏర్పాటు చేయడంలో సదరు కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తుండగా, వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం 'మామూలు'గా తీసుకోవడంతో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇందులో భాగంగానే బుధవారం రాత్రి మెదక్ జిల్లా పాపన్నపేట్ మండలం నర్సింగరావు పల్లి తండా కి చెందిన పీర్య (38) కుటుంబ సభ్యులతో



కలిసి నిజామా బాద్ జిల్లా వర్ని మండలం బడాపాహడ్ లోని పెద్దగుట్టకు పండగ చేయడానికి వెళుతూ ప్రమాదవశాత్తు కారు బోల్తా పడిన ఘటనలో పీరియాతోపాటు మరో వ్యక్తి మృతి చెందగా, ముగ్గురు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇదిలా ఉండగా గత కొన్ని రోజుల క్రితం నాగిరెడ్డిపేట మండలం కేంద్రంలో మాల్తుమ్మెద గ్రామానికి చెందిన దిగంబర శర్మ జాతీయ రహదారి పనులు చేపడుతున్న కార్మికులు చేసిన నిర్లక్ష్యానికి బైకు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాదులోని ఓ ఆసుప్ర తిలో చికిత్స పొందుతుండగా ప్రమాదానికి కారణమైన సదరు కాంట్రాక్టర్ కార్మికుల తీరును నిరసిస్తూ స్థానికులు ఆందోళనకు సిద్ధమయ్యారు. దీంతో నాగిరెడ్డిపేట ఎస్ఐ మల్లారెడ్డి కల్పించుకొని భాదితుడికి న్యాయం చేస్తామని సముదాయించారు. దీంతోపాటు. ఎల్లారెడ్డి శివారులో జరిగిన కారు ద్విచక్ర వాహనం ఢీ కొన్న ఘటనలో మహమ్మద్ నగర్ మండల కేంద్రానికి చెందిన ఓ యువకుడు మృతి చెందాడు.

**- అధికారుల పర్యవేక్షణ లోపం..!**

హెచ్‌ఎంబి జాతీయ రహదారి నిర్మాణ పనులలో భాగంగా సదర్ కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా చేపడుతున్న రహదారి నిర్మాణపు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం లేదని దీంతో కాంట్రాక్టర్లు ఇష్టరీతిన ఈ రహదారి నిర్మాణపు పనులు నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రహదారి నిర్మాణపు పనులు జరుగుతున్న చోట.. రోడ్డు డైవర్షన్ సూచిక బోర్డులు ఇతర నిబంధనలు పాటించడం లేదని ముఖ్యంగా రాత్రిపూట ఈ బ్రిడ్జి నిర్మాణం పనులు వద్ద రేడియం తో కూడినటువంటి సూచిక పోటీలు ఏర్పాటు చేయకపోవడం వలన ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఈ జాతీయ రహదారికి సంబంధించిన అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# నిజాంసాగర్ ప్రాజెక్టు పై ట్రాన్స్ఫార్మర్ బాగు చేయించారు

(మొదటి పేజి తరువాయి)

గుల్లగస్తు వద్ద చెడిపోయిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను బాగు చేయించారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను బాగు చేయించిన అధికారులు ప్రాజెక్టు వరద గేట్లపై విద్యుత్ దీపాలను అమర్చడం మరిచారు ప్రస్తుతం ప్రాజెక్టుపై గుల్లగస్తు ప్రధాన గేటు వద్ద ఒకే ఒక విద్యుత్ లైటు వెలుగుతోంది. ప్రాజెక్టు వరద గేట్లపై విద్యుత్ దీపాలు లేకపోవడంతో చీకటిమయంగా ఉంటుంది. ప్రాజెక్టు వరద గేట్ల పై విద్యుత్ దీపాలు వెలగడం లేదని నీటిపారుదల శాఖ అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ప్రాజెక్టు భద్రత గురించి పట్టించుకునే వారు కరువయ్యారని పర్యాటకులు ఆరోపిస్తున్నారు..ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకే వరద ప్రయాణిగా ఉన్న నిజాంసాగర్ ప్రాజెక్టు పై నీటిపారుదల శాఖ అధికారుల పర్యవేక్షణ కరువవుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టుపై లైట్లు లేకపోవడంతో రాత్రి వేళల్లో చీకటిమయంగా ఉంటుంది. ప్రాజెక్టుపై విధులు నిర్వహించే నీటిపారుదల శాఖ సిబ్బంది చీకటిలోనే విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్లపై విద్యుత్ దీపాలను అమర్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు పర్యాటకులు కోరుతున్నారు. నీటిపారుదుల శాఖ అధికారులకు ప్రాజెక్టు వరద గేట్లపై విద్యుత్ దీపాలు వెలగడం లేదని తెలిసినప్పటికీ తమకేమీ తెలియనట్లు వ్యవహరిస్తూ ఉండడం గమనార్హం.




# ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు విరివిగా సేవలందించాలి

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్న నిజామాబాద్ జిల్లాలో రైతులకు ఉద్యానవన శాఖ ద్వారా విస్తృత స్థాయిలో సేవలు అందించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం సాయంత్రం ఉద్యానవన శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ శాఖ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు, నిర్దేశిత లక్ష్యాలు, సాధించిన ప్రగతి, రైతులకు అందిస్తున్న తోడ్పాటు గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా జిల్లాలో పసుపు పంట ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నందున రైతులకు మేలు రకానికి చెందిన, అధిక దిగుబడిని అందించే నాణ్యమైన పసుపు వంగడాలు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు కావడం వల్ల రైతులకు మేలు చేకూరుతుందని, పసుపు పరిశోధన కేంద్రం, స్పైస్ పార్క్ ద్వారా కూడా



రైతులు ప్రయోజనం పొందేలా చూడాలన్నారు. అదేవిధంగా ఆయిల్ పామ్ సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 5600 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్నారని, ఈ విస్తీర్ణం గణనీయంగా పెరిగేలా కృషి చేయాలన్నారు. ఈ ఏడాది 3000 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేపట్టాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు 979 ఎకరాలలో సాగు చేపట్టేందుకు రైతులు సంసిద్ధత తెలుపుతూ తమ వాటా మొత్తాన్ని డీ.డీల రూపంలో చెల్లించారని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం సబ్సిడీపై డ్రిప్ పరికరాలను అందించడంతో పాటు, విత్తనాలను కూడా అందిస్తోందని, పంట నిర్వహణ కోసం ప్రతీ సంవత్సరం ఒక్కో ఎకరానికి 4200 రూపాయల చొప్పున వారి ఖాతాలలో నిధులు జమ చేస్తోందని తెలిపారు. ఆయిల్ పామ్ పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉండడంతో పాటు, విత్తనాలు అందించిన కంపెనీలే ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు పంటను కొనుగోలు చేస్తాయని, కోతులు వంటి అటవీ జంతువుల బెడద ఉండదని, ఒకసారి పంట వేసుకుని మూడు సంవత్సరాల పాటు నిర్వహణ చేపడితే సుదీర్ఘ కాలం పాటు గణనీయమైన ఆదాయం లభిస్తుందని అన్నారు. ఇలా అనేక ప్రయోజనాలు కలిగిన ఆయిల్ పామ్ పంట గురించి క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కల్పించి, స్వచ్ఛందంగా వారు ముందుకు వచ్చేలా చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశం జిల్లా ఉద్యానవన శాఖ సంయుక్త సంచాలకులు శ్రీనివాస్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యతోనే సామాజికంగా, ఆర్థికంగా మార్పు.

**- బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య- బాన్సువాడరూరల్**

బాలికలకు విద్య ఎంతో అవసరమని, విద్యతోనే సామాజికంగా,ఆర్థికంగా మార్పు వస్తుందని రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారంహైదరాబాద్ లోని తన కార్యాలయంలో బాన్సువాడ నియోజకవర్గం నసు రుల్లాబాద్ మండలం దుర్కి గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ బిఎస్సి నర్సింగ్ కళాశాల భవన సముదాయ పనులపై సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ తో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రూ. 40 కోట్లతో బాన్సువాడ నియోజకవర్గం, నసరుల్లాబాద్ మండలం దుర్కి గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన సముదాయ పనులను త్వరితగతిన పూర్తి చేసి త్వరగా అందుబాటులోకి తీసుకు రావాలనిసూచించారు.బాన్సువాడను విద్య, వైద్య రంగానికి హబ్ గాతీర్చిదిద్దుతున్నామన్నారు.కళాశాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమీక్ష సమావేశంలో ఆర్ అండ్ బి ఉన్నత అధికారులు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే పోలీసులు

**- పోలిష్ కమిషనర్ సాయి చైతన్య**



**సూర్య - మోపాల్**

ప్రజలకు సమస్య వచ్చినప్పుడు పోలిస్ స్టేషన్‌కు వెళ్లేవారు, కాని ప్రస్తుతం పోలీసులే ప్రజల వద్దకు వెళ్ళుతున్నారు. నిజామాబాద్ సీపీగా సాయి చైతన్య బాధ్యతలు చేపట్టిన అనంతరం పోలీసులను ప్రజలతో మమేకం చేసేందుకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో "మన కాలనీ – మన పోలీస్" కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమంలో భాగంగా పోలీసులు పుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. కాలనీల్లో స్థానికులతో కలియతిరుగుతున్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే పరిష్కరానికి కృషి చేస్తున్నారు. అంతే కాకుండా చోరీల నివారణకు జాగ్రతలపై ప్రజలకు వివరిస్తున్నారు. కాలనీల్లో సీసీ టీవీ పుటేజీలను పరిశీలించడంతో చెడిపోయిన వాటికీ మరమ్మతులు చేయిస్తున్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని కాలనీల్లోప్రజలకు అవహగా హనా కల్పిస్తూ ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సాపి ాస్తున్నారు. పుట్ పెట్రోలింగ్ భాగంగా పోలీసులు రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపడుతు న్నారు.అనుమానస్పదంగా ఎవరైనా కనిపిస్తే వివరాలు సేకరిస్తున్నారు. మత్తు పదార్థాలతో పాటు దొంగతనలా నివారణకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు. కాలనీలతో పాటు శివారు ప్రాంతాల్లో గంజాయి, మద్యం చేవించి న్యూసెన్స్ చేసేవారిని కట్టడి చేసేందుకు కాలనీ ళ్ళోకి కొత్తగా వచ్చిన వారి వివరాలు సేకరిసు న్నారు అనుమనీతులు వారి వివరాలు సేకరించడానికి నిఘా పెడుతున్నారు. యువత చేడు అలవాట్లకు బానిసలు కావద్దని, వ్యసనా లకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని పోలీసులు కోరుతున్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ అంశాలపై అవగాహనా కలిపిస్తున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ నివారణ అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడితే కలిగే అనర్థలపై వివరిస్తున్నారు. మహిళ చట్టలపై అవ గాహన కల్పిస్తున్నారు. విద్యార్థులు, మహిళ భద్రతకు షీటీమ్ విధానాన్ని వివరిస్తు న్నారు యువతులకు ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అనా న్నరు. సైబర్ మోసాలపై సైతం పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. అత్యాశకు పోవద్దని, అపరిచిత వ్యక్తులు పంపే లింకులు ఓపెన్ చేయొద్దని సూచిస్తున్నారు. జిల్లాలో పోలీస్ బాస్ చేస్తున్న కార్యక్రమాలు ప్రజలను ఎంతో ఆకట్టుకుంటున్నాయి.

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**- ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి**

**సూర్య- బిక్కనూర్**




ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థినీ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి శాస్త్రవేత్తలుగా ఎదగాలని, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర, మరియు బాలికల పాఠశాలలలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐదు కంప్యూటర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన ఎలా కొనసాగుతుందని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, మండల విద్యావనరుల అధికారి రాజా గంగారెడ్డి, మండల నోడల్ అధికారి శ్రీనాథ్, గ్రామపంచాయతీ కార్యనిర్వాహణ అధికారి మహేష్ గౌడ్, ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

## -జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. శుక్రవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున ఆయన స్వగృహానికి వచ్చి బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులే కాకుండా జిల్లాలోని పలు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజా



ప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి చంద్రకాంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, మహిపాల్ రెడ్డి, అందే దయాకర్ రెడ్డి, తాటిపాముల లింబాద్రి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ రెడ్డి, నాయకులు వినోద్ గౌడ్, సూర్యకాంత్ రెడ్డి, మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అఖిలపక్ష నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మద్ది చంద్రకాంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు

## సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా శుభ్రత పాటించాలి

**సూర్య- బిక్కనూర్**



ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మండల వైద్యాధికారి హేమీమా చెప్పారు. శుక్రవారం ఫ్రైడే డ్రై డే సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు సంయుక్తంగా వ్యాధుల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని, పరిసర ప్రాంతాలను ఎప్పటి కప్పుడు శుభ్రం చేసుకోవాలని, దోమల వృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకట రమణ, వైద్యులు దివ్య, పూజ, ప్రశాంత్, గ్రామపంచాయతీ కార్యదర్శులు మహేష్ గౌడ్, లక్ష్మి, దయాకర్ రెడ్డి, సౌజన్య, ఏఎన్ఎంలు హేమలత, యశోద, శ్యామల, ఆశా కార్యకర్తలు ఉన్నారు

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిస్తాం

### - ఎస్సై ఆంజనేయులు

**సూర్య- బిక్కనూర్**



డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు విద్యార్థులు ముందుకు రావాలని ఎస్సై ఆంజనే యులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని సిద్దిరామేశ్వర్ నగర్ గ్రామ శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ కళాశాల ఆవరణలో మత్తు పదార్థాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించి, మత్తు పదార్థాల జోలికి వెళ్ళమని, మత్తు పదార్థాలు విక్రయించే వారి వివరాలు అందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రఘు, కళాశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, గురుకుల కళాశాల మరియు పాఠశాల విద్యార్థులు ఉన్నారు.

## బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ రామచందర్ కు ఘన సన్మానం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలం శెట్పలి గ్రామానికి చెందిన వడ్ల రామచందర్ ను బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గా నియమించడంతో శుక్రవారం ఆయనను లింగంపేట్ బిజెపి మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో బిజెపి మండల పార్టీ నాయకులు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్ల రామచంద్రం మాట్లాడుతూ అనుక్షణం పార్టీ బలోపేతం చేయడం కోసం కృషి చేస్తూ పార్టీ ఆదేశాను సారం పనిచేస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించి నటువంటి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు నీలం రాజులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాణాల లక్ష్మారెడ్డి,జిల్లా కన్వీనర్ పరిగి రవీందర్,లకు బిజెపి రాష్ట్ర,జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాసుల శ్రీనివాస్,కత్తూరి కిషన్, రాజారాం బాలయ్య,వడ్ల ఎల్లేశం,తెనుగు మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు,బ్యాగుల పంపిణీ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన తనయుడు రామకృష్ణారెడ్డి నోటు పుస్తకాలను, బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు శ్రీనివాసరెడ్డి, వినోద్ గౌడ్, చేపూరి రాజు,శశి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులున్నారు.

## మత్తుతో యువత బంగారు భవిష్యత్తు నాశనం

**సూర్య-బాన్సువాడరూరల్**



మత్తు పదార్థాలు వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు లాంటిదని, తెలిసి తెలియక యువత మత్తుకు బానిసై బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని కామారెడ్డి జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం అన్నారు. శుక్రవారం బాన్సువాడ పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తాలో మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా షేక్ సలాం మాట్లాడుతూ యువత యొక్క శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మత్తు పదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయన్నారు. నిషేధిత మత్తు పదార్థాలవాడకం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరిగి కుటుంబాలు విచ్ఛి న్నం అవుతున్నాయన్నారు. మత్తు పదార్థాలుఅమ్మే వారిపైచట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. నిషేధిత మత్తు పదార్థాలు ఎవరైనా అమ్ముతున్నట్లు తెలిస్తే వారిపై పోలీసులకు పిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో అధ్యాపకులు, ప్రభుత్వ కళాశాల బాలికలు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశయ సాధన కోసం పాటుపడాలి

**సూర్య -బాన్సువాడ రూరల్**



మలిదశ ఉద్యమకారులు ప్రత్యేక రాష్ట్రం కోసం ఎలాంటి పోరాటాలు చేశారో, అదేవిధంగా ఉద్యమకారులు ఆశయసాధనకోసంపాటుపడాలని ఉద్యమకారులజిల్లా కన్వీనర్ ఉడుత గంగాధర్ గుప్తా అన్నారు.బాన్సువాడ నియోజకవర్గంతెలంగాణఉద్యమకారులనూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఆయన ప్రకటించారు.బాన్స్ వాడ నియోజకవర్గం వర్ని మండలానికి చెందిన షేక్ఎజాజ్ ని కామారెడ్డి జిల్లా టియుఎఫ్ కార్యదర్శిగా, వర్ని, రుద్రూర్ ఉమ్మడి మండ లానికి అధ్యక్షులుగా (పాత వర్ని )రాజుని నియామకం చేశారు. ఈ సందర్భంగాగంగాధర్ గుప్త మాట్లాడుతూ, టియుఎఫ్ లో నూతనంగా ఎన్ని కైన వారు ఉద్యమకారుల ఆశయసాధన లో భాగంగా అహర్నిశలు కష్టపడి ఉద్యమాన్ని ఉదృతం చేయాలని సూచించారు. నూతనముగా ఎన్ని కైన వారిని టియుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారన్నారు .

## మండల బిజెపి నూతన కార్యవర్గం ఎన్నిక



**సూర్య- బిక్కనూర్**

మండల బిజెపి నూతన కార్యవర్గాన్ని శుక్రవారం రాష్ట్ర కార్యదర్శి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షులుగా నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, నర్సింలు, సాయిరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా తిరుమలేష్, రంజిత్, కార్యదర్శులుగా బాల్ లింగం, స్వామి, హరిద్ర, రవీందర్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షుడిగా భాస్కర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షుడిగా శ్వేత, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా జయపాల్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తామన్నారు

## వయోవృద్ధుల కొరకు మల్టీ సర్వీస్ డేకేర్ సెంటర్ ఏర్పాటు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మహిళలు పిల్లలు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ మరియు సాధికారత మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో వయోవృద్ధుల కొరకు ఒక మల్టీ సర్వీస్ డేకేర్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు జిల్లా సంక్షేమ అధికారి ఏ ప్రమీల ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మల్టీ సర్వీస్ డేకేర్ సెంటర్ నిర్వహణ మరియు సేవలందివ్వడానికి స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని మూడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండి వృద్ధాశ్రమలు చిల్డ్రన్స్ హోమ్ సెంటర్ హోమ్స్ గతంలో నిర్వహించిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును ఇట్టి దరఖాస్తులను గడువు చివరి తేదీ ఈనెల 21 నుండి 30వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకొని అతి దరఖాస్తులతో పాటు సంబంధిత ధ్రువపత్రాలతో జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో గ్రౌండ్ ఫ్లోర్ రూమ్ నెంబర్ 31 ఐడిఓసి నందు సమర్పించాలని దరఖాస్తుల కొరకు జిల్లా వెబ్సైట్ ను సంప్రదించాలని అందులో నుండి డౌన్లోడ్ చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## యోగా దినోత్సవం

**సూర్య బీబీపేట్**



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం నాడు ఉదయం 6:30 గంటలకు బీబీపేట TSNR బాలుర పాఠశాలలో యోగా గురువు శ్రీ బండి రాములు, పంపరి శివరాజ్ గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యోగ కార్యక్రమంజరుగుతుంది. గత ఐదు సంవత్సరముల నుండి క్రమం తప్పకుండా మిత్రులు కీర్తిశేషులు మన్నె నర్సింలు ప్రేరణచే నిర్వహించబడుచున్నది కాబట్టి యోగా సాధకులు మరియు యోగా ప్రేమికులు, అభిమానులు అందరూ ఎక్కువ సంఖ్యలో హాజరై కార్యక్రమాలు విజయవంతం చేయగలరని బీబీపేట్ యోగ సమితి సభ్యులు మరియు బాసెట్టి నాగేశ్వర్ తెలిపారు.

## గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు పట్టించుకోని అధికారులు

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని గ్రామాల్లో బెల్టు షాపుల జోరు కొనసాగుతోంది. గ్రామాల్లోని బెల్టు షాపులలో పిచ్చలవిడిగా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయి. ప్రతి నెల ఎక్సైజ్ శాఖ అధికారులు గ్రామాల్లోని కల్లు దుకాణాలను తనిఖీలు చేస్తుంటారు కానీ గ్రామాల్లో ఉన్న బెల్టు షాపుల గురించి తెలిసినప్పటికీ పట్టించుకోకపోవడం పై విమర్శలు వస్తున్నాయి.ఎక్సైజ్ శాఖ అధికారులు గ్రామాల్లో రాకపోకలు చేస్తున్నప్పటికీ బెల్టు షాపుల గురించి మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించే నిర్వాహకులు మండల కేంద్రంలోని వైన్స్ నుండి ఆటోలలో మద్యాన్ని కాటన్ లలో తీసుకెళ్తూ గ్రామాల్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారు గ్రామాల్లోని బెల్ట్ షాపులు మినీ వైన్స్ లను తలపిస్తున్నాయి.ఈ విషయం సంబంధిత శాఖ అధికారులకు తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఉండడం గమనారం. బెల్టు షాపుల గురించి పట్టించుకోని సంబంధిత శాఖ అధికారుల తీరుపై పట్టించుకోకపోవడం వెనుక కారణాలు ఏమున్నాయోనని మండల ప్రజలు పలు రకాల ఆరోపణలు చేస్తున్నారు.

# ఒలంపిక్ రన్ కార్యక్రమం ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**-రన్ లో పాల్గొన్ననుడా చైర్మన్ కేశ వేణు**

**సూర్య ఇందూర్**

ఒలింపిక్ అధ్యక్షులు ఈగ సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో అట్ట హాసముగా ప్రారంభమైన ఒలింపిక్ రన్. రాష్ట్ర ఒలంపిక్ సంఘం ఆదేశాల మేరకు జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఆర్.ఆర్ చౌరస్తా నుండి ఒలంపిక్ రన్ ముఖ్యఅతిథిగా జిల్లా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, IPS., ముఖ్యఅతిథిగా పాల్గొని ఒలంపిక్ టార్చ్ , జెండాను ఊపి ఒలంపిక్ రన్ ను ప్రారంభించారు. అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ఒలంపిక్ ప్రపంచ దేశాలన్నీ ఈ క్రీడల్లో పాల్గొంటారని ప్రతి క్రీడాకారుని కల ఒలంపిక్ క్రీడల్లో పాల్గొనడం ఆశయమని అన్నారు. ఒలంపిక్ డే సందర్భంగా జిల్లా ఒలంపిక్ సంఘం నిర్వహించిన ఒలంపిక్ రన్ క్రీడాకారులు విద్యార్థులు పాల్గొనడం హర్షణీయమని అన్నారు. చదువుతోపాటు అందరి విద్యార్థులకు క్రీడలు చాలా అవసరమని ప్రతి విద్యార్థి ఏదైనా ఒక క్రీడను ఎంచుకొని అందులో ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా జాతీయ జెండాను అంతర్జాతీయ స్థాయిలో రెపరెపలాడించాలని ఆకాంక్షించారు.

ఈ ఈ సందర్భంగా ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బంది



విధులను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఒలింపిక్ సంఘం సభ్యులు మరియు నిజామాబాద్ నగర ఏసిపి రాజా వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, ట్రాఫిక్ సిఐ ప్రసాద్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.రాజా రాజేంద్ర చౌరస్తా నుండి ప్రారంభమైన పరుగు పెద్ద బజారు, గాంధీ చౌక్ నుండి బస్ స్టాండ్ మీదుగా కలెక్టర్ మైదానం వద్దకు చేరుకొని జాతీయ క్రీడాకారుల నుండి ఒలింపిక్ టర్చ్ ను జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి కి అందాచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ఆదేశాల మేరకు ఒలంపిక్ రన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో ఒలంపిక్ టోర్నమెంట్ జరిగే దానికి సన్నద్ధంగా ప్రతి సంవత్సరం ఒలింపిక్ రన్ నిర్వహిస్తారని 2028 లో జరిగే ఒలింపిక్ టోర్నమెంట్ కు క్రీడాకారులు సన్నదము కావడానికి ఒలింపిక్ నిర్వహిస్తారని అన్నారు. ప్రతి విద్యార్థి ఏదొక ఒక్క ఆటలో నైపుణ్యం కలిగి ఉండాలని, ఆలా వున్నప్పుడే మానసికముగా శరీరకముగా ఆరోగవంతుడిగా ఉంటాడని అన్నారు. ఈ ఒలింపిక్ రన్ ను విజయవంతం చేసిన అన్ని పాఠశాల యాజమాన్యలకు, వ్యాయమ ఉపాధ్యాయులకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నుడా చైర్మన్ కేశ వేణు,ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, చైర్మన్ అంద్యాల లింగయ్య, డి ఈ ఓ అశోక్, జిల్లా క్రీడాలా అధికారి ముత్తేన్న, ఒలింపిక్ అసోసియేషన్ కోశాధికారి భూమారెడ్డి, ఉపాధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, గాధరి సంజీవరెడ్డి, విజయకాంత్ రావు, రాజా గౌడ్, ఒమార్, విద్యాసాగర్ రెడ్డి, గోపి రెడ్డి, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్, సాయిలు, వెంకటేశ్వర్, రమేష్ ప్రశాంత్ కుమార్, స్వామి, పలు క్రీడా సంఘాల ప్రతినిధులు,వ్యాయమ ఉపాధ్యాయులు, క్రీడాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీయుసిఐ రాష్ట్ర మహాసభ
## వాల్ పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది

**సూర్య బాల్కొండ**




తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ టీయుసిఐ ఆధ్వర్యంలోబాల్కొండ మండలం కిసాన్ నగర్ లంగర్ బీడీ కంపెనీలో 21,22,జరిగే టీయుసిఐ రాష్ట్ర మహాసభ లను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీయుసిఐ) రాష్ట్ర కార్యదర్శి ఎం ముత్తన్న మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో పెట్టుబడిదారులైన ఆదాని అంబానీలకు కార్మిక వర్గ ప్రయోజనాలను తాకట్టు పెట్టి ఎలాంటి హక్కులు చట్టాలు లేకుండా నియంతృత్వ ధోరణి అవలంబిస్తున్నారని అందులో భాగమే గుజరాత్ లో కొన్ని కంపెనీల్లో 12 గంటల పని విధానాన్ని అమలు చేయడం జరుగుతుందని వారు అన్నారు కార్మికులు సాధించుకున్నటువంటి 44 చట్టాలను మోడీ ప్రభుత్వం 15 చట్టాలను తీసివేసి 26 చట్టాలను నాలుగు కోడ్స్ గా తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తున్నటువంటి విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు అదేవిధంగా కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26000 అమలు చేయాలని కోరారు సంఘటిత అసంఘటిత కార్మికులకు నెలకు కనీస పెన్షన్ 9000 ఇవ్వాలని పాత పెన్షన్ పునరుద్ధరించాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటికరణ ఆపాలని వారు డిమాండ్ చేశారు అందులో భాగమే గతాన్ని సమీక్షించుకొని వర్తమానాన్ని అధ్యయనం చేసి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని నిజామాబాద్ పట్టణ కేంద్రంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం (తిలక్ గార్డెన్ ) నుండి ర్యాలీగా బయలుదేరి పాత కలెక్టర్ గ్రౌండ్లో బహిరంగ సభ జరుగుతుందని కాబట్టి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభ ను విజయవంతం చేయాలని కేంద్ర రాష్ట్ర నాయకులు ఈ మహాసభల్లో ప్రసంగిస్తారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో నిమ్మల నిఖిల్ లావణ్య మమత పుష్ప చిన్నమ్మ వెంకట్ గంగాధర్ నరసయ్య మజీద్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం విక్రయించారో లక్ష జరిమానా

**- ఏడు చెప్పు దెబ్బలు తినాల్సిందే**
**- ఇదేదో బావుంది**
**- అవును మరి ఇది నిజమే**

**సూర్య రాజంపేట**


OFFICE OF THE GRAMA PANCHAYATH - GUNDARAM
Mdl. Rajampet, Dist. Kamareddy, (T.S.) - 503110
గ్రామ పంచాయతి కార్యాలయము - గుండారం
మం. రాజంపేట, జి. కామారెడ్డి, తెలంగాణ - 503110

ఒకప్పుడు ఆ గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడిచేది. దీంతో చిన్న, పెద్ద, వృద్ధాప్యం, మహిళలు అని చూడకుండా ఎవరు పడితే వారు మద్యం తాగి పచ్చని కుటుంబాలలో చిచ్చులు ఏర్పడి కుటుంబాలు బజారు పాలయ్యాయి. అలాగే సుమారు 30 మంది వరకు ప్రమాదాలకు గురై వికలాం గుల గా మారి మంచాలకే పరిమిత మయ్యారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని గ్రామస్తులు అందరూ ఏకమై ఒక నిర్ణయానికి వచ్చారు. అదే రాజంపేట మండలంలోని కొండాపూర్, గుడి తండా, షేర్ శంకర్ తండా గుండారం, నడిమి తాండ, ఎల్లాపూర్ తాండ గ్రామాలలో పూర్తిగా మద్య నిషేధాన్ని ప్రకటించారు. గ్రామస్తులంతా ఏకమై ఒక చోట కూర్చొని ముక్కుముడిగా ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఎవరైనా గ్రామంలో మద్యం విక్రయించిన లక్ష రూపాయల జరిమానా ఏడు చెప్పు దెబ్బలు తప్పని, విక్రయించినట్లు ఎవరైనా సమాచారం ఇస్తే పది నుండి 20వేల రూపాయలు బహుమానం ఇస్తామంటూ మూడు గ్రామాల ప్రజలు ఒక దగ్గర కూర్చుండి తీర్మానం చేసుకున్నారు. తీర్మానం తో పాటు మండల స్థాయి అధికారులకు సైతం ఈ విషయం విన్నవించారు. అలాగే మూడు గ్రామాలలో యువత బైకులతో ర్యాలీ తీస్తూ గ్రామంలో ఎక్కడ కూడా మద్యం విక్రయాలు జరపరాదని నినాదాలు చేశారు. ఇలా మద్యపా న నిషేధం చేయడంతో రాజంపేట మండలం ఉమ్మడి జిల్లాలోనే హాట్ టాపిక్ గా మారింది. అయితే ఎక్సైజ్, పోలీస్ శాఖ తమకు సహకరించా లంటూ గ్రామస్తులు విన్నవిస్తున్నారు.

## మాదక ద్రవ్యాల నిరోధానికి కట్టుబడి ఉండాలి

**- ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ గాంధీ**

**సూర్య ఎల్లారెడ్డి**



మాదక ద్రవ్యాల నిరోధానికి ప్రతిఒక్కరూ కట్టుబడి ఉండాలని ఎల్లారెడ్డి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ గాంధీ పేర్కొన్నారు. ఎల్లారెడ్డి ఆదర్శ పాఠశాల లో శుక్రవారం మాదక ద్రవ్యాల నిరోధంపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రిన్సిపాల్? గాంధీ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. డ్రగ్స్ అమ్ముతున్నట్లుగా ఎవరికైనా సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## 2,55,205 మంది రైతుల ఖాతాలలో రూ. 259.81 కోట్ల రైతు భరోసా నిధులు జమ

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ఇప్పటివరకు జిల్లాలోని 2,55,205 మంది రైతుల ఖాతాలలో రూ. 259.81 కోట్ల నిధులు జమ అయ్యాయని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం - 2025 సీజన్ కు సంబందించి పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం జిల్లాలో మొత్తం 2,98,472 మంది రైతులకు రూ. 326.03 కోట్ల నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. ఈ నెల 16వ తేదీన రెండు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని 1,681,66 మంది రైతుల ఖాతాలలో ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రూ. 95.66 కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. 17వ తేదీన మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 44,006 మంది రైతుల ఖాతాలలో రూ. 65.06 కోట్ల నిధులు, 18, 19వ తేదీలలో ఐదెకరాల లోపు సాగు భూమి కలిగిన 26,075 మంది రైతుల ఖాతాలలో రూ. 53.84 కోట్ల నిధులు జమ చేసిందని వివరించారు. తాజాగా శుక్రవారం 16958 మంది రైతుల ఖాతాలలో రూ. 45.25 కోట్ల నిధులు జమ అయ్యాయని తెలిపారు. గడిచిన ఐదు రోజులలో వరుసగా జిల్లాలోజిల్లాలోని 2,55,205 మంది రైతుల ఖాతాలలో రూ. 259.81 కోట్ల నిధులు జమ అయ్యాయని జిల్లా పాలనాధికారి వివరించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఎంపీఓ మలహరి**

**సూర్య,లింగంపేట్**



వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని గ్రామస్థాయి ఉద్యోగులకు ఎంపీఓ మలహరి ఆదేశించారు.ఆయన శుక్రవారం లింగంపేట్ మండలంలోని భవానిపేట్, జల్దిపల్లి, రాంపూర్ గ్రామాలను సందర్శించారు.భవానిపేట్ గ్రామంలో వైద్య సిబ్బంది,అంగన్వాడి టీచర్లు,ఆశ వర్కర్లకు సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ లో ప్రజలు డెంగ్యూ,ఇతర వ్యాదుల బారిన పడకుండా ఎలాంటి రోగాలు దరిచేరకుండా ముందు జాగ్రత్త చర్యగా వారికి పలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలందరు వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.పంచాయతీరాజ్ శాఖ నుండి ఎప్పటి కప్పుడు గ్రామాలను పర్యవేక్షిస్తూ పంచాయతీ కార్యదర్శులను అప్రమత్తం చేస్తున్నామన్నారు.అనంతరం గ్రామంలోని పరిశుద్ధ్య పనులు,ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచి పనులు కంప్లీట్ చేసుకొని తొందరగా బిల్లు తీసుకోవాలని తెలిపారు.జల్దిపల్లి గ్రామంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో పాల్గొని రాంపూర్ గ్రామంలో జిపిని విజిట్ చేశారు.మంగళవారం, శుక్రవారం డ్రైడేగ పాటిస్తున్నామని ప్రజలందరు వర్షాకాలంలో జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు స్రవంతి, ప్రియాంక,మమత, అంగన్వాడి టీచర్లు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సును పరిశీలించిన ఇంచార్జ్ ఆర్ డి ఓ, సబ్ కలెక్టర్ కిరణ్మయి

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును ఎల్లారెడ్డి ఇన్చార్జి ఆర్డీవో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతుల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ అధికారులకు సిబ్బందికి పలు సూచనలు, చేశారు . అలాగే ఇప్పటివరకు రెవెన్యూ సదస్సులలో ఎన్ని ఫిర్యాదులు వచ్చాయో అడిగి తెలుసుకున్నారు. వాటిని సాధ్యమైనంత త్వరగా పరిశీలించి పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ప్రేమ్ కుమార్, రెవెన్యూ అధికారులు, జూనియర్ అసిస్టెంట్ లావణ్య, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి మున్సిపల్ రెండవ వార్డులో తడి-పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం

### -మాజీ మహిళా కౌన్సిలర్ మహేశ్వరి విద్యాసాగర్

**సూర్యఎల్లారెడ్డి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా ఎల్లారెడ్డి మున్సిపాలిటీ రెండవ వార్డులో తడి-పొడి చెత్త వేరు చేసే అంశంపై ప్రత్యేక అవగాహన కల్పించడంతోపాటు, స్థానిక ప్రజలకు ప్రతిజ్ఞ చేయించారు . ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ మహిళ కౌన్సిలర్ మహేశ్వరి విద్యాసాగర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలంలో వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని, ప్రతి శుక్రవారం "ఫ్రైడే - డ్రైడే"గా నిర్వహిస్తూ ప్రజల్లో జాగ్రత్తలు తీసుకునే అలవాటు పెంపొందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం రెండవ వార్డులో దోమల నివారణకు




మందు పిచికారి చేపట్టినట్లు తెలిపారు ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, గుంటలు, డ్రైనేజీల్లో ఆయిల్ బాల్స్ వేయాలని ఆమె సూచించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే తాము వార్డ్ ప్రజలకు అందుబాటులో ఉంటామని, అవసరమైన సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆమె తెలియజేశారు. ముందుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేసినట్టు పేర్కొంటూ, పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా వంద రోజుల కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. అలాగే, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్టు, ఆయన సూచనల మేరకు కార్యకర్తలు ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాల్లో క్రియాశీలంగా పాల్గొనాలని కోరారు. ప్రజలకు ఎప్పటికప్పుడు సేవలందించడానికి మదన్మోహన్ గారి అంబులెన్స్ సేవలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయని కూడా ఈ సందర్భంగా తెలియజే శారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతిని ధులు, స్థానిక నాయకులు, మహిళా సంఘాలు, యువత పాల్గొని తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమ ంలో రెండవ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు

## మత్తుతో యువత బంగారు భవిష్యత్తు నాశనం

**సూర్య-బాన్సువాడరూరల్**

మత్తు పదా ర్థాలు వా డకం అనేది సమాజా నికి పట్టిన చీడపు రుగు లాంటిదని, తెలిసి తెలియక యువత మత్తుకు బానిసై బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని కామారెడ్డి జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం అన్నారు. శుక్రవారం బాన్సువాడ పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తాలో మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా షేక్ సలాం మాట్లాడుతూ యువత యొక్క శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మత్తు పదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయన్నారు. నిషేధిత మత్తు పదార్థాలవాడకం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరిగి కుటుంబాలు విచ్ఛి న్నం అవుతున్నాయన్నారు. మత్తు పదార్థాలుఅమ్మే వారిపైచట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. నిషేధిత మత్తు పదార్థాలు ఎవరైనా అమ్ముతున్నట్లు తెలిస్తే వారిపై పోలీసులకు పిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో అధ్యాపకులు, ప్రభుత్వ కళాశాల బాలికలు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## గామాల్లో బెల్ట్ షాపుల జోరు పట్టించుకోని అధికారులు

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని గ్రామాల్లో బెల్టు షాపుల జోరు కొనసాగుతోంది. గ్రామాల్లోని బెల్టు షాపులలో పిచ్చలవిడిగా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయి. ప్రతి నెల ఎక్సైజ్ శాఖ అధికారులు గ్రామాల్లోని కల్లు దుకాణాలను తనిఖీలు చేస్తుంటారు.

## ఆర్థికాభివృద్దే మహిళా సమాఖ్య లక్ష్యం

**సూర్య మాక్లూర్**



మహిళల ఆర్థికాభివృద్దే మహిళా సమాఖ్య లక్ష్యమని ఎంపీడీవో లక్ష్మారెడ్డి అన్నారు. మాక్లూర్ మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళ సమాఖ్య సమావేశానికి ఎంపీడీవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మహిళను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. వివిధ గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మహిళా సభ్యుల సహకారం ఉంటేనే నిర్మాణాలు తొందరగా పూర్తి అవుతాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిరుపేదలు అయినందున గ్రామ సంఘం ద్వారా బ్యాంకు లింకేజీ ద్వారా అప్పు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి సహకరించాలని తెలియజేశారు. అలాగే ప్రతి మంగళ వారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తునందున ప్రతి ఒక్క మహిళ తన ఇంటిలో ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ గోవింద రావు అక్షర లక్ష్మీ కార్యక్రమం గురించి మాట్లాడుతూ నిరక్షరాస్యులుగా ఉన్న సభ్యులు ప్రతి ఒక్కరు చదువుకోవాలని సంఘం వారిగా సర్వే చేసి యాప్ ద్వారా ఎంట్రీ చేయడం జరుగుతుందని అన్నారు. చదువుకొని ఉన్న సభ్యులను వాలింటర్లుగా గుర్తించి వారి ద్వారా చదువురాని వారికి చదువు చెప్పడం జరుగుతుందన్నారు. కొంతవరకు చదువుకొని ఉన్నవారికి ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్మీడియట్ వంటి ఉన్నత చదువులు చదవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీనివాస్, డీపీఎం నీలిమ, ఏపీఎం అనిల్ కుమార్, సీసీలు, మండల సమాఖ్య ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చివరి రోజు రెవెన్యూ సదస్సు లో భారీగా దరఖాస్తులు

### - తహసిల్దార్ ప్రేమ్ కుమార్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చివరి రోజు అయిన శుక్రవారం స్థానిక తహసిల్దార్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సు కొనసాగింది. ఈ సదస్సులో మున్సిపల్ పరిధిలోని రైతులు, ప్రజలు తమ దరఖాస్తులను రెవెన్యూ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రైతులు ప్రజల నుండి



వచ్చిన దరఖాస్తులను స్వీకరించామని రెవెన్యూ సదస్సులు ముగిసిన తర్వాత వాటి సాధ్యా సాధ్యాలను పరిశీలించి, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించిన తర్వాత వారికి రసీదు అందజేయడం జరుగుతుందన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులకు శుక్రవారం చివరి రోజు కావడంతో రైతులు, ప్రజలు భారీగా తరలివచ్చి తమ ఫిర్యాదులను రెవెన్యూ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రేమ్ కుమార్ తో పాటు రెవెన్యూ, సిబ్బంది మణిదీప్ రెడ్డి, శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ లావణ్య మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## జిల్లాలో రైతు భరోసా కింద 258.30 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ

### - వ్యవసాయ శాఖ అధికారి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా పథకం అమల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లాకు 286 వేల 285 మంది రైతుల ఖాతాల్లో 258.30 కోట్ల రూపాయలు జమ చేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తిరుమల ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ రెవెన్యూ డివిజన్ పరిధిలో 30,496 రైతుల ఖాతాల్లో 24.24 కోట్ల రూపాయలు, జుక్కల్ నియోజకవర్గం లో 87,,240 రైతుల ఖాతాల్లో 86,0 5 కోట్ల రూపాయలు, కామారెడ్డి నియోజకవర్గంలో 67,400 రైతుల ఖాతాల్లో 58.20 కోట్ల రూపాయలను, ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో 1,1149 మంది రైతుల ఖాతాల్లోకి 89.80 కోట్ల రూపాయలను, జమ చేసినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు.. మీద రైతుల ఖాతాలో జమ చేయకుండా మిగిలిపోయిన రైతుల కు త్వరలో వారికి కూడా రైతు భరోసా కింద త్వరలో వారికి కూడా డబ్బులు వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

## షిఫ్టింగ్ పర్మిషన్ లేని పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

### - టీజీవిపి డిమాండ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొన్ని ప్రైవేట్ పాఠశాల మరియు కెన్నెడీ పాఠశాలకు సిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా యధావిధిగా అడ్మిషన్లు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పాఠశాలలు ప్రారంభమై ఇప్పటికీ ఎనిమిది రోజులు గడుస్తున్న కెనడి పాఠశాల ఇంకా నిర్మాణ దశ లోనే ఉంది. ఒకవైపు నిర్మాణం కొనసాగుతూనే మరోవైపు పాఠాలు బోధిస్తున్నారు. విద్యాహక్కు చట్టం నియమ నిబంధనలు పాటించకుండా స్కూల్ పేరు చివర్లలో ఇంటర్నేషనల్ అంటూ తోక తగిలించుకొని ఇంటర్నేషనల్ స్కూల్ అంటూ చలామణి చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు మోసం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నరు స్కూల్ యజమానులు. అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రుల రక్తం తాగేస్తున్నారు. అలాగే అర్హత లేని ఇంటర్ డిగ్రీ






విద్యార్థులతో పాఠాలు బోధిస్తున్నారు. ఇటువంటి స్కూల్ లపై జిల్లా విద్యాశాఖ అధికారి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని టిజివీపీ ( తెలంగాణ విద్యార్థి పరిషత్) కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఒకవేళ అటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకొని యెడల విద్యాశాఖ అధికారి కార్యాలయానికి టీజీవీపీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ముట్టడిస్తామని డిమాండ్ చేస్తున్నాం. ఈ ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా TGVP జిల్లా అధ్యక్షుడు అల్లూరి ముదిరాజ్, మల్లేష్ యాదవ్, వినోద్, విజయ్, సంతోష్ కార్యకర్తలు పాల్గొన్నారు.